# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 25 జూలై 2024


## రికార్డు రూములను తనిఖీ చేసిన కడప ఆర్డీవో



కమలాపురం, రాయచోటి, జులై 24, ప్రభాతవార్త: తహసీల్దారు కార్యాలయంలో రికార్డు రూమును కడప ఆర్డీవో బుధవారం తనిఖీ చేశారు. భద్రత గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి స్థానిక ఎమ్మార్వో సుబ్ర మణ్యంతో కడప ఆర్డీవో వెంకట పతి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు కడప రెవెన్యూ పరిధిలోని పలు మండ లాల్లో రికార్డు రూములను ఆయా తహసీల్దారు కార్యాలయంలో రికార్డులను భద్రపరుస్తున్న రూములలో కచ్చితంగా నైట్ వాచ్‌మెన్ ఉండాలని స్థానిక రెవెన్యూ వారు తీసుకుంటున్న జాగ్రత్తలు ప్రతి రోజు కొనసాగించాలన్నారు. అలాగే వినాయక చవితి పండగ వేడుకల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంగోలు ట్రిపుల్‌ఐటీలో 456 మందికి ప్రవేశాలు




వేంపల్లె, జులై 24, ప్రభాతవార్త ః వేంపల్లె ఆర్.కె.వ్యాలీ క్యాంపస్‌లో ఉన్న ఒంగోలు ట్రిపుల్‌ఐటీలో 456మంది విద్యార్థులు ప్రవేశాలు పొందినట్లు అధికారులు తెలిపారు. బుధవారం ఒంగోలు ట్రిపుల్‌ఐటీలో ప్రవేశాలకు అడ్మిషన్లు నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులు తమ సర్టిఫికెట్లు సమర్పించి ప్రవేశాలు పొందారు. గురువారం కూడా అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగనుందని అధికారులు తెలిపారు.

# అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధిపథంలో నడిపిస్తా

### వైఎస్ఆర్ జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతు స్వీకరించిన ఆదితిసింగ్





**కడప జులై 24 ప్రభాతవార్త :**

రాష్ట్రప్రభత్వ ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారుల స్వమన్వయ సహకారంతో జిల్లా ప్రజల అభిమానంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తామని వైఎస్ఆర్ జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ అతిది సింగ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న ఆమె జాయింట్ కలెక్ట్ఛాంబర్‌లో వేదపండితుల ఆశీర్వచనాలు అందించగా ఉదయం 10.10 గంటల సమయంలో వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదిత్యసింగ్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా జాయింట్ కలెక్టర్‌గా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధరాన్ని నెరవేరుస్తూ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభ్రుద్ధి పథంలో నడిపిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృదిద్ధపథకాలను ప్రజలకు సంతృప్తి స్తాయిలో అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. తొలుత తాను 2020 సంవత్సరం బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిని అని, తిరుపతి మున్సిపల్ కమిషనర్‌గా ఆరు నెలలు పనిచేశానని అంతకుముందు తొలుత విశాఖపట్నం జిల్లాలో శిక్షణ పొంది విజయవాడ సబ్ డివిజన్‌లో సబ్ కలెక్టర్‌గా దాదాపు 14 నెలలు పనిచేశానని చెప్పారు. ప్రసుత్తం జాయింట్ కలెక్టర్‌గా కడప జిల్లాకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతకుమునుపు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు కలెక్టర్ లోతేటి శివశంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. అనంతరం పలువురు అధికారులు, ప్రముఖులు, పాత్రికేయులు పుష్పగుచ్ఛాలతో ఆమెకు స్వాగతం పలికి తమ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్, పులివెందుల, బద్వేల్, డివిజన్ల ఆర్డీఓలు వెంకటేష్, చంద్రమోహన్, ఐఅండ్ పిఆర్ ఎడి పి.వేణుగోపాల్‌రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయకుమారి, పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సబ్‌కలెక్టరేట్ అగ్ని ప్రమాద ఘటనలో పోలీసులపై వేటు

### వన్‌టౌన్ సిఐ విఆర్, ఇద్దరు కానిస్టేబుల్స్ సస్పెండ్ ...మూడవరోజు కొనసాగుతున్న అగ్నిప్రమాద దర్యాప్తు
### నేడు సిఎస్ సిసోడియోచే 22-ఏ ధరఖాస్తుల స్వీకరణ





**మదనపల్లె, జులై 24 ప్రభాతవార్త :**

మదనపల్లె సబ్‌కలెక్టరేట్ అగ్నిప్రమాద ఘటనకు సంబంధించి మూడవరోజు బుధవారం కీలక ఉన్నతాధికారులచే ముమ్మరంగా దర్యాప్తు జరుగుతోంది. ఏఎస్‌పి కమల్‌రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ టీమ్ బృందాలచే వేర్వేరుగా దర్యాప్తులు చేపడుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారాన్ని ఉన్నత పోలీస్ అధికారులకు తెలియజేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వన్‌టౌన్ సిఐ వల్లీబాషాను విఆర్‌కు పంపారు. అదే పిఎస్‌లో పని చేస్తున్న హరిప్రసాద్, భాస్కర్‌రావులు అనే ఇద్దరి కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేశారు. వీరు అగ్ని ప్రమాదం జరిగిన రోజు నైట్‌బీట్ డ్యూటీలో ఉన్నారు. విషయం తెలిసినా ఉన్నతాధికారులకు తెలియజేయకపోవడంతోనే సస్పెండ్ చేసినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. అగ్నిమాపక డైరెక్టర్ పి.వెంకటరమణ అగ్ని ప్రమాదానికి సంబంధించి సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో చోటు చేసుకొన్న వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి గదిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను అడిగి తెలుసు కొన్నారు. ఈ ప్రమాదానికి సంబంధించి సమగ్ర నివేధిక ఇవ్వాలని అగ్నిమాపక అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు, కలెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో రెవెన్యూశాఖకు సంబంధించి బాధ్యులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని వేర్వేరుగా విచారణ చేపట్టారు. అగ్నికి ఆహుతి అయిన కీలకఫైళ్ళను సీజ్‌చేసి ఫోరెన్స్ ల్యాబ్‌కు పంపినట్లు సమాచారం. డిఎస్‌పి కార్యాలయాన్ని విచారణ వేధికగా ఏర్పాటు చేసుకొని అనుమానితులందరిని విచారిస్తున్నారు. ఈ ప్రమాద సంఘటనకు సంబంధించి వైకాపా నేతలను కూడా పలువురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరునిగా ఉంటూ అగ్నిప్రమాదానికి సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న మాధవరెడ్డినికూడా రెండు రోజులుగా అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమా చారం. రెండు రోజుల్లో సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ ఆధ్వర్యంలో అగ్నిమాపక కేసుకు సంబంధించి నిగ్గు తేల్చనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆర్డీఓలు ఎంఎస్.మురళి, హరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ గౌతంతేజ్‌లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్న విషయం తెలిసిందే.

#### నేడు చీఫ్ సెక్రటరీచే 22-ఏ ధరఖాస్తుల స్వీకరణ

ప్రభుత్వ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ(రెవెన్యూ) సిసోడియాచే మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని 11మండలాలకు సంబంధించి 22ఏ దరఖాస్తులను గురువారం స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. వివాస్పదంగా పేర్కొంటున్న భూములకు సంబంధించి, నిషేదిత భూములు, ఇటీవల అన్యాక్రాంతమైన భూములకు సంబంధించి రైతులు, బాధితుల నుంచి ధరఖాస్తులున స్వీకరించనున్నట్లు తెలిపారు.



### పంచాయతీ అనుమతులు లేవు

# నిర్మాణాలు మాత్రం నిండుగా ఉన్నాయి






**రైల్వే కోడూరు అర్బన్,జులై24,ప్రభాతవార్త :**

కోడూరు మండల పరిధిలోని మైసూరువారిపల్లి పంచాయితీల విచ్చల విడిగా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. వీటికి ఎలాంటి పంచాయితీ అనుమతుల లేవు అయినప్పటికీ యదేచ్ఛగా అటు రెవెన్యూ అధికారులు, ఇటు పంచాయితీ అధికారుల కళ్ల ఎదుటే పట్టపగలే ప్రతి క్షణం అన్ని శాఖల అధికారులు తిరిగే కడప చెన్నై ప్రధాన రహదారి ప్రక్కనే ఇలాంటి అనుమతి లేని అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న ఆ రెండు శాఖల అధికారులు చూస్తూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూముల్లో నిర్మిస్తున్న అక్రమ కట్టడాల పట్ల వీరికి అందుతున్న వాటాలు ఎంతో అంతు పట్టడం లేదు. ఈ విషయమై మైసూరి వారి పల్లె పంచాయితీ సెక్రటరీని వివరణ కోరగా సెక్రటరీ మహేష్ ఇచ్చిన వివరాల మేరకు కొంత మంది భూ కబ్జాదారులకు తప్పుడు రిజిస్ట్రేషన్ డ్యాకువమెంట్లు ఉపయోగించి పంచాయితీ అనుమతులు తీసుకున్నారని రెవెన్యూ అధికారుల చొరవతో పంచాయితీ అనుమతి పత్రాన్ని రద్దు చేశామని తెలిపారు. స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా పైప్ లైన్ మరియు కంరెంటు కనెక్షన్ కూడా తీసుకుని పటిష్టమైన నిర్మాణాలు ఏర్పరుస్తున్నారని వీటిన్నింటికీ పంచాయితీ వారికి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. అనుమతి పత్రాలు రద్దు చేసిన పత్రాలు, అనుమతులు ఇవ్వడానికి గల కారణమైన ఫేక్ రిజిస్ట్రేషన్ పత్రాలు ఇవ్వమని కోరగా అవి ఇవ్వడం కుదరదు అని తేల్చి చెప్పారు. ఇందులో చాలా మంది పెద్దవాళ్ళు జోక్యం చేసుకుని ఉన్నారని తెలిపారు. రెవెన్యూ వారు ఇప్పటికైనా చొరవ తీసుకుని భూ కబ్జాదారుల అక్రమ నిర్మాణాలను తొలగించి దీనికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అన్నమయ్య జిల్లా నూతన సంయుక్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆదర్శ్ రాజేంద్రన్





**రాయచోటి, జులై 24, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా నూతన సంయుక్త కలెక్టర్‌గా నియమితులైన ఆదర్శ్ రాజేంద్రన్ బుధవారం ఉదయం 10.30 గంటలకు కలెక్టంరేట్‌లోని తన ఛాంబర్‌లో పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తామన్నారు. అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించే ముందు బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్‌ను రెవెన్యూ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంయుక్త కలెక్టర్‌కు డీఆర్ఓ సత్యనారాయణరావు, మరియు వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.

# మహిళలు, చిన్నారుల అదృశ్యం కేసుల్లో త్వరితగతిన చర్యలు తీసుకోవాలి

### - కంప్యూటర్ పరిజ్ఞానంలో అప్‌డేట్ అవ్వాలి

### - డీసీఆర్‌బీ కార్యాలయాన్ని తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేసిన ఎస్పీ

**కడప క్రైం, జులై 24, ప్రభాతవార్త:**

మహిళలు, చిన్నారుల అదృశ్యం కేసుల్లో దర్యాప్తు అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ కేసులు త్వరగా చేధించేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు డీసీఆర్‌బీ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ బుధవారం జిల్లా పోలీసు కార్యాలయాన్కిన బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎన్నికలకు సంబంధించి ప్రత్యుత్తరాలను సకాలంలో పంపాలని ఆదేశించారు. రౌడీషీట్లు, సస్పెక్ట్ సీట్లు అప్‌డేట్‌గా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సుధాకర్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ హాసం, సిబ్బంది పాల్గొన్నారు.



# నియోజకవర్గానికి సముచితం స్థానం కల్పించాలి : జనసేన

**పోరుమామిళ్ల , జులై 24 ప్రభాతవార్త :**

బద్వేలు నియోజకవర్గానికి సముచితం స్థానం కల్పించాలని జనసేన నాయకులు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబును బుధవారం కోరారు. మంగళగిరి జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో ఈ విషయమై ఆయనను కోరగా మూడు పార్టీలు ఉమ్మడిగా తీసుకోవాల్సిన నిర్ణయాలు నామినేటెడ్ పోస్టుల్లో తప్పకుండా జనసేన పార్టీకి బద్వేలు నియోజకవర్గం నుంచి అవకాశం కల్పిస్తామని వివరించడం జరిగిందన్నారు. నాగబాబును కలిసిన వారిలో బద్వేలు నియోజకవర్గ పోరుమామిళ్ల మండల నాయకులు సిద్ధు, జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి ఖలీల్, తిరుపతి, విజయ్‌కుమార్, గుర్రయ్య, గుర్రప్ప, షరీఫ్ పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మున్సిపల్ స్థాయిలో అధికారులు సమన్వయం

### - కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలకు లోబడి విగ్రహాలు తయారీ జరగాలి

రాయచోటి, జులై 24, ప్రభాతవార్త: పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పర్యావరణ సమిత, ఆరోగ్యకర ఆహ్లాదకర వాతావరణంలో వినాయక చవితి జరిగేలా ప్రజల్లో అవగాహన పెంచాలని అధికారులు నిర్ణయించారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ వాసుబాబు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, రెవెన్యూ, పోలీసు, ఫైర్, ఏపీఎస్‌పీడీసీఎల్ అధికారులు సమావేశమై పర్యావరణ రహిత వినాయక చవితికి తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించారు. సెప్టెంబరు మాసంలలో జరిగే వినాయక చవితికి విగ్రహాలను మట్టితో తయారు చేసినవి వినియోగించాలని ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు, కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చే సూచనలు తప్పక పాటించాలన్నారు. అనంతరం గణేష్ ఉత్సవాలకు మట్టి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహిస్తూ ప్రచురించిన గోడ పత్రాలను కరపత్రాలను అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జయన్న, ఫైర్ అధికారి వెంకటరామిరెడ్డి, అర్బన్ ఎస్సై శ్రీహరి, విద్యుత్తు శాఖ ఏడీ చాన్‌బాషా, డీఈ రామాంజపేయులు, టీపీవో లక్ష్మీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న ఎర్ర చందనం దుంగలు స్వాధీనం

### నలుగురు అరెస్టు - 59 దుంగలు స్వాదీనం

**బద్వేలు , జూలై 24 ప్రభాతవార్త :**

గోపవరం మండలం పీపీకుంట సమీపంలోని రాగిమానుకుంట వద్ద అక్రమంగా రవాణా చేస్తున్న ఎర్రచందనం దుంగలను, వాటిని తరలించిన స్మగ్లర్లను అరెస్టు చేశారు. బద్వేలు రూరల్ పోలీసులకు రాబడిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా రాగిమానుకుంట వద్ద ఎర్రచందనాన్ని రవాణా చేసేందుకు సిద్దంగా ఉండడాన్ని గమనించిన పోలీసులు వారిపై దాడిచేసి పట్టుకున్నారు. 59 ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకోగా ఒక టాటా ఏసీ వాహనం , ఒక బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు మైదుకూరు డిఎస్పీ వెంకటేశ్వర్లు మీడియాకు వివరిస్తూ పోలీసులు ఎంతో చాకచక్యంగా ఈ అక్రమ రవాణా చందనంను అడ్డుకున్నారన్నారు. వీరిలో ఒక పాత స్మగ్లర్‌తో పాటు మరో ముగ్గురు ఫారెస్టు కాంట్రాక్ట్ సిబ్బంది ఉన్నట్లు తెలిపారు. వీరిని తిరుపతి ప్రత్యేక కోర్టులో హాజరు పరుస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు.



## సబ్‌కలెక్టరేట్ అగ్నిప్రమాదంపై వైకాపా హస్తం

### టిడిపి నాయకులు ఆరోపణలు



మదనపల్లె, జులై 24 ప్రభాతవార్త :

నాలుగు రోజుల క్రితం మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో చోటు చేసుకొన్న అగ్నిప్రమాద ఘటనలో స్థానిక వైకాపా నాయకుల హస్తం ఉందని సీనియర్ టిడిపి నాయకులు ఆరోపిం చారు. బుధవారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో మాజీ టౌన్ బ్యాంకు ఛైర్మెన్ విద్యాసాగర్, ఎస్.ఎ.మస్తాన్, సుధాకర్, నీలకంత, షోఆప్‌శీన, రాటకొండమధు, గుర్రప్ప నాయుడు మాట్లాడుతూ వైకాపా నాయకుల భూకబ్జాల భాగోతం భయట పడుతుందన్న దీంతోతోనే సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఉన్న రన్నింగ్‌లో ఉన్న కీలక రెవెన్యూ ఫైల్స్‌ను స్థానిక ఉద్యోగుల ద్వారా కాల్చివేశారన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరవ ర్గమైన నాయకులే ఈ ఘాతుకానికి పాల్పడ్డారన్నారు. 22ఏ విభాగానికి సంబంధించి ఫైల్స్ అన్నీ అగ్నిప్రమాదంలో దగ్దం అయ్యాయన్నారు. ఈ ప్రమాదానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కబ్జాలకు గురైన భూములన్నీ తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకొవాలని కోరారు. అన్యాక్రాంతానికి గురైన పేదల భూములన్నీ తిరిగి వారికి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం శీనా, సహజీవన్ బాబు, షంషీర్, సిమెంటు రమణ, రైస్‌మిల్ శశి, కప్పల శ్రీరాములు, నరసింహులు పాల్గొన్నారు.

## అర్హులకే సిరికల్చర్ యూనిట్ స్థలాలు ఇవ్వాలి

### బివైఎస్ అధ్యక్షులు పునీత్



మదనపల్లె, జులై 24 ప్రభాతవార్త :

అర్హులైన వారికి ప్రభుత్వం పట్టుపరిశ్రమలో అభివృద్ధిలో భాగంగా రీలింగ్ టెస్టింగ్ యూనిట్ల ఏర్పాటు కొరకు స్థలాలు కేటాయించాలని బహుజన యువసేన (బివైఎస్) అధ్యక్షులు పునీత్ డిమాండ్ చేశారు. సిరికల్చర్ స్థలాలను అర్హులకు కాకుండా అనర్హులకు కేటాయించారని గతంలో కమీషనర్‌కు ఫిర్యాదు చేయగా సత్యసాయి జిల్లా నుంచి విచారణ నిమిత్తం కమిటీని బుధవారం పంపడం జరిగిందన్నారు. కమిటీ ద్వారా 20సంవత్సరాల ముందు నుంచి కేటాయించిన స్థలాలను పరిశీలించి అక్కడ రిలీంగ్ అండ్ టెస్టింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకొని పట్టుపరిశ్రకు సంబంధించి వృత్తిని చేస్తున్నారా లేదా అన్న విచారణ నివేధిక రాయడం జరిగిందన్నారు. అయితే 2024లో అనర్హులకు కేటాయించిన 13 స్థలాలపై క్షుణ్ణంగా పరిశీలన చేసి వారిని జాబితానుంచి తొలగించి అర్హులైన వారికి కేటాయించాలని కోరారు. కమిటీ సభ్యులు ఎలాంటి అవినీతి అవకతవకలకు పాల్పడకుండా అర్హులకే సిరికల్చర్ స్థలాలు దక్కేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు శ్రీనాథ్, శశికుమార్, ప్రవీణ్, ఆదినారాయణ, బాధితులు పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువుల దుకాణాలు తనిఖీ



దువ్వూరు, జూలై 24, ప్రభాతవార్త: మండల కేంద్రమైన దువ్వూరులోని రసాయనిక ఎరువుల దుకాణాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణంలో నిల్వలు రికార్డు ప్రకారం సక్రమంగా ఉన్నాయా లేదా అలాగే ధరల పట్టికను బోర్డుపై వ్రాయాలన్నారు. అలాగే రైతులకు సంబంధించిన బిల్లులను రైతు ఆధార్ నంబర్‌లో నమోదు చేసి ఇవ్వాలన్నారు. అలాగే దుకాణంలోని పలు ఎరువుల శాంపిల్స్‌ను సేకరించారు. వాటికి నాణ్యత ప్రమాణాలు ఉన్నాయా లేదా అని ల్యాబరేటరిల్లో పరిక్షలు నిర్వహిస్తామన్నారు. రైతులు ఎరువులు కొనే సమయంలో తప్పనిసరిగా రసీదులు పొందాలని తెలిపారు.

## జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీ

ఖాజీపేట, జూలై 24, ప్రభాతవార్త: జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ బుధవారం స్థానిక ఖాజీపేటలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ఖాజీపేట అంగన్వాడి సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఖాజీపేట మెయిన్ స్కూల్‌లో మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. పిల్లల నైపుణ్యం, త్రాగునీరు, స్టూడెంట్ కిట్స్ మొదలగు వాటిని పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండల విద్యాధికారులు నాగ స్వర్ణలత, నాగరాజు పాల్గొన్నారు.

## ధర్మ, అధర్మాల మధ్య సంఘర్షణే మహాభారతం



బ్రహ్మంగారిమఠం , జూలై 24 ప్రభాతవార్త : ధర్మ, అధర్మాల మధ్య సంఘర్షణలో అంతిమంగా ధర్మానిదే విజయం సిద్ధిస్తుందని నాటి మహా భారతం ఉద్దేశమని తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మ ప్రచార పరిషత్ యొక్క ప్రవచకులు సివి. సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుదవారం రెండవ రోజు మండల కేంద్రంలోని నరసన్నపల్లె చేనేత కాలనీ రామాలయంలో తితిదే. ధర్మప్రచార మండలి కడప ప్రోగ్రాం అసిస్టెంట్ గోపినాథ్ పర్యవేక్షణలో మహాభారతం యొక్క సారాంశాలను సుధీర్ఘంగా ప్రసంగిస్తూ పాండవులు ధర్మానికి, కౌరవులు అధర్మానికి ప్రతీకలని మహాభారతంలో మానవులకు సంబంధించిన జీవిత పాఠాలెన్నో అందులో పొందు పరిచాయన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రామక్రిష్ణ, సుబ్బయ్య, రామయ్య, చిన్న బ్రహ్మయ్య, చెన్నయ్య, సుబ్బరాయుడు, ఓబులేసుతోపాటు పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ విద్యార్థులు ఎంపిక

మదనపల్లెక్రైం, జులై 24 ప్రభాతవార్త :

రాష్ట్ర స్థాయి పోటీలకు ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ తెలిపారు. ఈనెల 27, 28వ తేదీల్లో కడప జిల్లా వేంపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి టార్గెట్‌బాల్ పోటీలకు ఇంటర్‌నేషనల్ ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. విశాల్, రూహత్, ఆర్యన్, రేవంత్, లిఖిత్, మహమ్మద్‌ఖాజా, మహిత్, ఇజాన్, లోహిత్‌గల 9మంది విద్యార్థులు జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థులను స్కూల్ ఛైర్‌పర్సన్‌లు అమృత, శ్రీదేవి, ప్రిన్సిపాల్ షహనాజ్‌ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర, జిల్లా టార్గెట్‌బాల్ సెక్రెటరీ మహ్మద్‌అలీలు అభినందించారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు రక్షణ కరువు



దువ్వూరు, జూలై 24, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో ఉన్న ప్రభుత్వ కార్యాలయా లకు రాత్రిపూట రక్షణ కరువైంది. ఇటీవల చిత్తూరు జిల్లా మదనపల్లిలో జరిగిన అగ్ని ప్రమాద సంఘటన తర్వాత కూడ దువ్వూరులో ప్రభుత్వ కార్యాలయాలకు రక్షణ ఏర్పాటు చేసుకోలేకపోతున్నారు. స్థానిక తెలుగు గంగ బంగ్లాలో తహసీల్దార్, ఎంపీడీఓ సహకార సంఘం, కేసీకాలువ, గ్రామ సచివాలయం, రైతు సేవాకేంద్రం సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ఒకే చోట ఆరు ప్రభుత్వ కార్యాల యాలు ఉన్నా అక్కడ రాత్రి పూట కాపలాగా ఒక్కరూ కూడ లేరు. ప్రస్తుతం ప్రతిరోజు రాత్రి పూట తెలుగు గంగ బంగ్లా ఆవరణంలో మందుబాబులు మందుసేవిస్తూ ఉంటారు. ఎక్కడ పడితే అక్కడ మందు సీసాలు కనబడుతు ఉంటాయి. ఏదైనా పొరపాటు జరిగితే మదపనల్లె సంఘంటన గుర్తుకు వస్తుంది. అందువల్ల ప్రభుత్వ కార్యాలయాలకు రక్షణగా రాత్రిపూట కాపలాదారున్ని నియమించనవలసి ఉంది. ఆదేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ప్రభుత్వ కార్యాలయాలకు రక్షణ ఏర్పాటుచేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాల మేరకు ఎప్పుడు రక్షణగా కాపలదారున్ని నియమించుకుంటారో వేచి చూడాల్సిందే.

## అనుమతిలేని లే అవుట్‌లకు నోటీసులు



పోరుమామిళ్ల, జూలై 24 ప్రభాతవార్త : మండలంలోని రంగసముద్రం పంచాయతీలో పరిధిలో అనుమతి అనుమతిలేకుండా వేసిన లేఔట్‌లకు నోటీసులు జారీ చేసినట్లు మండల పంచాయతీ విస్తరణ అధికారి, పంచాయతీ విస్తరణ అధికారి, పంచాయతీ కార్యదర్శి రాజీవ్ రెడ్డి తెలిపారు. బుధవారం పంచాయతీ పరిధిలో 100కి పైగా ఎకరాల విస్తీర్ణంలో 14కి పైగా లేఔట్‌లు అనుమతి లేకుండా వేశారని చెప్పారు. కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అనుమతులు లేకుండా వేసిన లేఔట్‌లపై చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు అనుగుణంగా ఆయా లేఅవుట్ల యజమానులకు నోటీసులు ఇచ్చామన్నారు. అందుబాటులో ఉన్నవారికి స్వయంగా, లేనివారికి వాట్సాప్ ద్వారా, మరికొన్నింటిని లే అవుట్ వద్ద నోటీసులు అంటించామని చెప్పారు. ఈ లేఅవుట్, ప్లాట్స్ అమ్మకాలు, కొనుగోలు చేయ డం చట్టవిరుద్ధమని చెప్పారు. అనుమతులు లేకుండా లేఅవుట్‌లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని

## అక్రమాల ఆర్డీఓపై చర్యలు తీసుకోవాలి

### టిడిపి పార్లమెంటరీ నేత ఆర్‌జె.వెంకటేష్




మదనపల్లె, జులై 24 ప్రభాతవార్త :

పలు అవినీతి భూ అక్రమాలకు పాల్పడిన ఆర్డీఓ ఎంఎస్.మురళీపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మదనపల్లె ఆర్డీఓగా పనిచేసిన మురళీ మదనపల్లె, పుంగనూరురోడ్డు, హార్సిలీహిల్స్ తదితర ప్రాంతాల్లో సుమారు 60ఎకరాల వరకు స్వాహా చేశారని తెలిపారు. బినామి పేర్లతో స్వాహాకు పాల్పడిన భూ అక్రమణలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. 22ఏ ఫైల్స్ దగ్ధంపై కూడా సమగ్ర విచారణ జరపాలన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులతోనే ఈ అగ్ని ప్రమాదం జరిగిందన్నారు. భూదందాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి భాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు అన్వర్‌బాషా, గణేష్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వన్‌టౌన్ సిఐగా ప్రసాద్



మదనపల్లెక్రైం, జులై 24 ప్రభాతవార్త : ఒకటవ పట్టణ సిఐ వల్లీబాషాను విఆర్‌కు తరలిస్తూ ఉన్నతాధికారులు తెలిపారు. మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదంపై సకాలంలో స్పందించక పోవడం, ఆలస్యంగా ఉన్నతాధికారులకు సమాచారం అందజేయడంతో ఆగ్రహించిన జిల్లా ఉన్నతాధికారులు ఆయనపై వేటు వేశారు. ఆయన స్థానంలో ప్రసాద్‌ను సిఐగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు.

## పురవీధుల్లో ఊరేగిన దుర్గాలమ్మ

రామసముద్రం, జులై 24 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని బిసి కాలనీలో వెలిసిన దుర్గాలమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా అమ్మవారికి మహిళలు ఉపవాసాలు ఉండి దీలు, బోణాలు పట్టి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఇంటి ముందుర ముగ్గులతో అలంకరణలు చేశారు. అమ్మవారికి పసుపునీరు చల్ల మంగళిహారతులు పట్టారు. పురవీధుల్లో ఊరేగింపు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి అర్చకులు అనీల్‌స్వామి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సబ్‌కలెక్టరేట్ అగ్నిప్రమాద కారకులను శిక్షించాలి

### టిడిపి మండల అధ్యక్షులు విజయకుమార్‌గౌడు

రామసముద్రం, జులై 24 ప్రభాతవార్త :



మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో పత్రాల దహానంపై సమగ్ర దర్యాప్తు జరపాలని మండల టిడిపి అధ్యక్షులు విజయకుమార్‌గౌడు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మదనపల్లె, పుంగనూరు, హార్సిలీహిల్స్‌లో 60ఎకరాలు, పుంగనూరు రోడ్డులో డికేటి స్థలాలను ఓ అధికారి ఇతరులతో కలసి స్వాహా చేసి విక్రయించారని ఆరోపించారు. హార్సిలీహిల్స్‌లో గెస్టుహౌస్ ఓ అధికారి అల్లుడు 60ఎకరాల ప్రభుత్వ భూములు అక్రమంగా పొందడంపై విచారణ జరిపించాలని కోరారు. సిటిఎం ప్రాంతానికి చెందిన వ్యవసాయాధారిత, మున్సిపాలిటిలో కీలక స్థానంలో ఉన్న వ్యక్తి మదనపల్లె ప్రాంతంలో భూములు గుర్తింపు వాటి బదలాయింపుల్లో లోతైన పాత్ర ఉందని, సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు. పుంగనూరు ప్రాంతంలో రెండువేల ఎకరాలు, మదనపల్లె నియోజకవర్గంలో వెయ్యి ఎకరాలు, మాజీ మంత్రి అనుచరుల ఆధీనం వున్నాయని ఆరోపించారు. అగ్నిప్రమాదానికి కారకులైన వారిని శిక్షించాలని కోరారు.

## ఉచిత కంటి వైద్యశిబిరం



రామసముద్రం, జులై 24 ప్రభాతవార్త :

రామసముద్రం వాసవీక్లబ్ వనిత సారధ్యంలో శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి మదురై ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్యశిబిరం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించారు. ఈసందర్భంగా 165మందికి కంటి పరీక్షలు చేశారు. ఇందులో 22మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం నిర్వాహకులు తిరుపతికి తీసుకెళ్ళారు. ఇందులో నిర్వాహకులు శరణ్య, పూర్ణిమ, జయలక్ష్మి, నాగేంద్రలు పాల్గొన్నారు.

## మదనపల్లెలో నవ వధువు అనుమానాస్పద మృతి

మదనపల్లెక్రైం, జులై 24 ప్రభాతవార్త :



పట్టణంలోని నవ వధువు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన బుధవారం కలకలం రేపింది. పట్టణంలోని నీరుగట్టువారిపల్లె బాబుకాలనీ వెంకటేశ్వరాపురంలో ఉంటున్న శ్రీనివాసులు, ఉష దంపతులు కుమారుడు మణికంఠను ఆర్టీసి బస్టాండు సమీపంలోని రామ్‌నగర్‌కు చెందిన వెంకటరమణన లక్ష్మీదేవిల కుమార్తె సాయిప్రియ(20) ఆరు నెలల క్రితం ప్రేమవివాహం చేసుకొంది. పెళ్ళి అయినప్పటి నుంచి గొడవలు జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో సాయిప్రియను అర్ధరాత్రి సమయంలో కొట్టడంతో మృతి చెందింది. అనుమానం రాకుండా ఉండేందుకు కమ్మికి ఉరేసుకున్నట్లు చిత్రీకరించి, మృతదేహం మెడకు చీరచుట్టి ఆత్మహత్యగా చిత్రీకరించారన్నారు. మదనపల్లె తాలూకా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పబ్బతి రాధాకృష్ణమూర్తి మరణించినా ఆయన చూపు సజీవం



పులివెందుల, జులై 24, ప్రభాతవార్త ః

పులివెందుల పట్టనంలోని అమ్మవారిశాల వీధికి చెందిన పబ్బతి రాధాకృష్ణమూర్తి (77)మరణించినా ఆయన చూపు సీజవం అని పలువురు పేర్కొన్నారు. ఈయన అనారోగ్యంతో మృతిచెందడంతో నేత్రదానానికి కుటుంబ సభ్యులు అంగీకరించారు. బుధవారం స్నేహిత అమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల సహకారంతో మృతదేహం నుండి కార్నియాలు సేకరించి అగర్వాల్ నేత్రనిధికి పంపించారు. నేత్రదానానికి అంగీకరించిన మృతుని భార్య కృష్ణవేణమ్మ, కుమారులు లోకేశ్వర్‌నాథ్, దక్షిణామూర్తి, కుమార్తె నిర్మల, కోడళ్లు హరితలక్ష్మి, లక్ష్మిప్రసన్న, అల్లుడు రాజేంద్రప్రసాద్ లను పలువురు అభినందించారు.

## పుంగనూరు పుడింగి ఇక నీకు కౌంట్ డౌన్ స్టార్ట్

### – కొండా సుబ్బయ్య

కడప వైద్యవిభాగం, జులై 24, ప్రభాతవార్త:

పుంగనూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదం కాదని పెద్దిరెడ్డి భూదందాల పుట్ట అని కడప నగర టీడీపీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య అన్నారు. పుంగనూరులో పుడింగి అని చెప్పుకునే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమ తనయుడు మిథున్‌రెడ్డి పాపాల మూట తప్ప మరొకటి లేదన్నారు. మీ పాపాలుపండే రోజులు దగ్గర పడ్డాయని కనుక తమ తప్పులు ఒప్పుకొని కోర్టులో మీరే లొంగితే మీకే మంచిదని కొండా సుబ్బయ్య అన్నారు.

## ఫస్ట్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్సిప్‌లో నారాయణ స్కూలు విద్యార్థులు ప్రతిభ




కడప వైద్యవిభాగం, జులై 24, ప్రభాతవార్త: ఈనెల 21న కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియం హైదరాబాదులో ఫస్ట్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ 2024షోలోని టైగర్స్ కంపు ఫెడరేషన్ వారు నిర్వమించారు. రెండు సిల్వర్ మెడల్స్ రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. 8-9 సంవత్సర విభాగంలో షయాన్ కరాఈటేలో సిల్వర్ మెడల్ ప్లస్35 కేజీల ఫైట్‌లో బ్రాంజ్ మెడల్ సాధించారు. 9.10 సంవత్సరాల విభాగంలో అబ్దుల్ అజీజ్ బ్రాంజ్, ప్లస్ 30 కేజీల ఫైట్‌లో సిల్వర్ మెడల్ సాధించారు. విద్యార్థులను ఏజీఎం చెన్నకేశవరావు, ప్రిన్సిపల్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీదేవిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏవో హేమంత్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు, శిక్షకుడువిజయ్‌ని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి పరిష్కారం కోసం ఇరిగేషన్ మినిస్టర్‌తో చర్చించిన ఎమ్మెల్యే



కడప వైద్యవిభాగం, జులై 24, ప్రభాతవార్త:

కడప నగరంలో తాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను మినిస్టర్ రామనాయుడుతో చర్చించి శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేయాలని కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి చర్చించారు. ప్రపంచ బ్యాంకు ఇచ్చే నిధులతో పెన్నానదిపై తలపెట్టిన చెక్‌డ్యాంలు నిర్మాణం చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. కడప నగర ప్రజల తాగునీటి శాశ్వత పరిష్కారం చేయాలని మంత్రిని కోరారు.

# బడ్జెట్‌లో రాష్ట్రషానికి కేటాయింపులు శుభ పరిణామం

– జఫన్య గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్, టీడీపీ నాయకులు డేవిడ్

కడప వైద్యవిభాగం, జులై 24, ప్రభాతవార్త:



ఇది కూటమి ప్రభుత్వ విజయమని బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులు శుభ పరిణామమని జఫన్య గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్, టీడీపీ నాయకులు పందిటి డేవిడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి ఎన్నో ప్రయోజనాలు ఈ బడ్జెట్ వల్ల చేకూరుతాయని పేర్కొన్నారు. పోలవరం పూర్తయితే ఈ రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్లు ప్రత్యేక సాయం అందడం రాష్ట్రానికి శుభ పరిణామమన్నారు. సీఎం చంద్రబాబునాయుడు కృషి వల్లనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి చొరవతో కడప నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో మైదుకూరు అభివృద్ధి చెందిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో గత వైకాపా పాలనలో కూల్చడాలు తప్ప రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమన్నారు. సమావేశంలో నాయకులు గడ్డం శ్రీనివాసులు, చిన్న పాల్గొన్నారు.

## ర్యాష మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపాక వినోద్‌కుమార్

కడప వైద్యవిభాగం, జులై 24, ప్రభాతవార్త:



రిజిస్టరు లేని సంస్థ పెట్టుకొని ఉన్న కారు ఆంజనేయులు చేస్తున్న బెదిరింపులు, దందాలపై గురువారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం జరుగుతుందని రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపాక వినోద్‌కుమార్ తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరం గురుకుల్ విద్యాపీఠ్ సమీపంలో గల వేమన నగర్‌లో నివాసం ఉంటూ గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక రాయలసీమ కమిటీ అని రిజిస్టరు లేనిది సంస్థ పెట్టుకొని ఉన్న కారు ఆంజనేయులు ఈయన ప్రభుత్వ సంస్థలు అయిన ఎంఆర్ఓ, ఆర్డీవో, స్టాంప్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పనిచేస్తున్న దళిత సామాజిక వర్గానికి చెందిన వారిని టార్గెట్ చేసి బెదిరిస్తూ నెల నెల లక్షల రూపాయలు సంపాదిస్తున్నాడు. ఈ కారు ఆంజనేయులుకు అనేకమైన అక్రమ ఆస్తుల గురించి అతని దందాల గురించి దౌర్జన్యాల గురించి ప్రెస్‌మీట్ జరుగుతుందన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

పెండ్లిమర్రి, జులై 24, ప్రభాతవార్త:

ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు దాదాపు వంద మందికి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 70 మందికి ఉచితంగా నోటు పుస్తకాలు పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ ఇందిరా, సీనియర్ అధ్యాపకులు వేణుగోపాల్, రామాంజనేయులు, జయరాము ఇతర అధ్యాపకులు పంపిణీ చేశారు. దీనిపై తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి

పెండ్లిమర్రి, జులై 24, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రెడ్డి మండలంలోని అందరు పంచాయతీ కార్యదర్శులకు, మరియు ఇంజినీర్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్, ట్యాంకులు పరిశుభ్రంగా ఉంచుకోవడం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో రమణారెడ్డి, రీసోర్స్ పర్సన్ రాఘవరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, కార్యదర్శులు, ఇంజినీర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# వంకగడ్డపల్లెలో మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, జులై 24, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ వంకగడ్డపల్లె గ్రామంలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి గాయత్రి మంచినీటి సమస్యను పరిష్కరించారు. గ్రామంలోని రక్షిత మంచినీటి బోరు మోటారు మరమ్మతులకు గురికావడం, స్థానిక ప్రజలు సర్పంచ్ కార్యదర్శుల దృష్టికి తెచ్చారు. దీంతో వెంటనే స్పందించిన సర్పంచ్, కార్యదర్శి మెకానిక్‌లను పిలిపించి మరమ్మతులు చేయించారు. దీంతో సమస్య పరిష్కారం కావడంతో ప్రజలు తమ గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం కావడంతో సంతోషం వ్యక్తం చేశారు.

# ఏజీ గార్డెన్ ప్రజలు చేసిన పాపం ఏమిటి?

– సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ్ నాయక్

రాయచోటి, జులై 24, ప్రభాతవార్త:

ఏజీ గార్డెన్ ప్రజలు చేసిన పాపం ఏమిటని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథనాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఏజీ గార్డెన్ ప్రజలతో సమస్యలను తెలుసుకున్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నడిబొడ్డున రెండు కి.మీ దూరంలో ఉన్న ఏజీ గార్డెన్‌లో దాదాపు 14 సంవత్సరాలుగా 3వేల మంది జనాభా నివాసం ఉంటూ కూలి, నాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద ప్రజలకు ఇప్పటి వరకు ఎందుకు ఆ ప్రాంత ప్రజలకు తాగడానికి గుక్కెడు మంచినరు ఇవ్వలేని స్థితిలో ఉన్నారో పాలక వర్గాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కనీసం చదువుకోవడానికి ఒక్క ప్రభుత్వ పాఠశాల లేదంటే సిగ్గు చేటన్నారు. ఒక్కొక్క ఇంటికి రెండు డ్రమ్ములు చొప్పున నీటిని నింపుతూ పదది రోజులకు ఒక సారి ఆ నీటినే వాడుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాయుడు కాలనీ వరకు వచ్చిన వెలుగులు ప్రాజెక్టు తాగునీటి పథకాన్ని ఏజీ గార్డెన్ వరకు పైప్‌లైను తీసుకెళ్లి శాశ్వత నీటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఏజీ గార్డెన్ ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

# వ్యాక్సిన్ల కొత నష్టాల పాలవుతున్న పశు పోషకులు

– ఏపీ పశుపోషకుల వేదిక రాష్ట్ర కన్వీనర్ కో కన్వీనర్లు

కడప వైద్యవిభాగం, జులై 24, ప్రభాతవార్త:

వ్యాక్సిన్ల కొరతతో పశుపోషకులు తీవ్ర నష్టాల పాలవుతున్నారని ఏపీ పశు పోష కుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సి.కిరణ్‌కుమా ర్‌రెడ్డి, కోకన్వీనర్లు జి.విశ్వనాథరెడ్డి, జి.వెంకటస్వామి, మురళీ, కృష్ణారెడ్డి, పల్లె సుబ్బారెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో వ్యాక్సినేషన్ నిల్వ కోసం రూ.30కోట్లు వెచ్చించి అవినీతికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. వ్యాక్సిన్లు వంద శాతం వేయాల్సి ఉంటే కేవలం 15%వ్యాక్సిన్లు మాత్రమే వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ కాలంలో వ్యాక్సిన్ వేయకపోవడం వలన గొర్రెలు చనిపోయాయని ఒంగోలు జాతి ఆవులు, ఎద్దులు చాలా మరణించాయన్నారు. లక్షల రూపాయలు విలువ చేసే ఎద్దులు చనిపోయినా అధికారులు మాత్రం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంగోలు, పుంగనూరు జాతి పశుపోషక రైతులకు ఉచితంగా ఉలవలు, రాగులు, జొన్నలు లాంటి దానా సరఫరా చేయాలని, ఒంగోలు జాతి గిత్తలకు రూ.5లక్షలు ఉచిత బీమా, ఆవులకు గేదెలకు రూ.2లక్షలు ఉచిత బీమా ఇవ్వాలని కోరారు. పెద్దపశువులకు మొబైల్ ఎక్స్‌రే మిషన్ జిల్లాకు ఒకటి కల్పించాలన్నారు. ప్రతి పశువు సూటి కట్టించే బాధ్యత పశుసంవర్ధకశాఖ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# పద్మప్రియ చంద్రారెడ్డి రూ.50వేలు వితరణ

కడప కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త:




ఏపీ ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పద్మప్రియ చంద్రారెడ్డి రూ.50వేలు చెక్కును కడప ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్‌కు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శంకర్‌రెడ్డి, సెక్రటరీ శివ రామకృష్ణ, ట్రెజరర్ వీరబ్రహ్మం, వైస్ ప్రెసిడెంట్ జిలానీ బాషాలు పాల్గొన్నారు.

# మండలంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

కలికిరి, జులై 24, ప్రభాతవార్త:



కలికిరి మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో రామకృష్ణ, ఈవోఆర్డీ పరశురాం పర్యవేక్షణలో 14 గ్రామ పంచాయతీల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు జరిగాయి. పంచాయతీల్లోని గ్రామాల్లో డ్రైనేజీ కాలువలు శుభ్రపరచడం మంచినీటి ట్యాంకులు క్లోరినేషన్ చేయడం, అంటురోగాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలు ఆగస్టు 5 వరకు జరిగే విధంగా జిల్లా స్థాయి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ప్రతి రోజు ఎంపీడీవోరామకృష్ణ, ఈవోఆర్డీ పరశురాం పంచాయతీల్లో పర్యటిస్తూ సర్పంచులు, కార్యదర్శులను అప్రమత్తం చేస్తూ పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం చేశారు. దీంతో కలికిరి మండలంలో డెంగీ, డయేరియా, మలేరియా తదితర వ్యాధులు తగ్గుముఖం పట్టాయి. పంచాయతీ అధికారులు, వైద్యసిబ్బందిని సమన్వయం చేస్తూ పంచాయతీల్లో కార్యక్రమాలు చేపట్టడంతో పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం కావడంతో పంచాయతీలు క్లీన్ అండ్ గ్రీన్ కాడంతో పాటు ప్రజలు కూడా రోగాల బారిన పడకుండా సురక్షితంగా ఉంటున్నారు. ఈ కార్యక్రమాలను వచ్చే నెల 5 వరకు జరుగుతాయని మండల స్థాయి అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడికుర్తి వైద్యాధికారి చిన్నరెడ్డప్ప, సర్పంచులు ఎ.రెడ్డిరామ్, సైఫుల్లా, శశికళ, పంచాయతీ కార్యదర్శులు తిమ్మారెడ్డి, రెడ్డిప్రసాద్, గోపీ, గోవర్ధన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# మర్రికుంటపల్లెలో ఆధార్ స్పెషల్ క్యాంప్

కలికిరి, జులై 24, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో బుధవారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ కార్యదర్శి గాయత్రిలు ఆధార్ స్పెషల్ క్యాంప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా స్థాయి అధికారులు పంచాయతీలలో ఆధార్ క్యాంప్‌లు నిర్వహించి ఆధార్ కార్డులు లేని చిన్నారులకు, పెద్దలకు సైతం ఆధార్ కార్డులు, చేర్పులు, మార్పులు, కొత్త ఆధార్ కార్డులు పంపిణీ చేయాలని మండలంలో ఆధార్ ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహించాలని ఆదేశాలు అందాయి. దీంతో మర్రికుంటపల్లె పంచాయతీ సచివాలయంలో ఆధార్ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేయడంతో మండలంలోని చిన్నారులు, పెద్దలు హాజరై తమ ఆధార్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేయించుకున్నారు. ఆధార్ స్పెషల్ క్యాంప్‌లో ప్రజలకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక సర్పంచ్ రెడ్డిరామ్, కార్యదర్శి గాయత్రిలు అన్ని ఏర్పాటు చేశారు. దీంతో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి జనీఫారాణి, డిజిటల్ అసిస్టెంట్ పాపయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రోన్ సర్వే, మార్కెటింగ్‌పై అవగాహన సదస్సు

కడప కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త:

ప్రభుత్వ ప్రైవేటు భవన నిర్మాణాలు, ఫ్లై ఓవర్, వంతెనల నిర్మాణాల అభివృద్ధి పనుల సర్వేలకు డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని డ్రోనిక ఇన్నోవేషన్స్ ట్రైనర్ గుట్లపల్లి అశోక్‌కుమార్ అన్నారు. ఏపీ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పద్మప్రియ చంద్రారెడ్డి, కడప ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కడప సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో డ్రోన్ సర్వేలో ఉపయోగించే విధానం, డ్రోన్ సర్వే మార్కెటింగ్ విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాయలసీమ జిల్లాలు ఇతర జిల్లాల నుంచి 150 మందికి పైగా శిక్షణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రోన్‌ల సర్వే ప్రణాళిక బద్ధంగా ఉంటుందన్నారు. డ్రోన్ సర్వే కచ్చితత్వం కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పద్మప్రియ చంద్రారెడ్డి, కడప ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శంకర్‌రెడ్డి, సెక్రటరీ శివరామకృష్ణ, ట్రెజరర్ వీరబ్రహ్మం, వైస్ ప్రెసిడెంట్ జిలానీ బాషా పాల్గొన్నారు.

# ఏపీ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

– మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా

కడప కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని, రాబోయే రోజుల్లో ఏపీకి మంచి రోజులు రాబోతున్నాయని నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా తెలిపారు. బుధవారం కడపలో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఏపీ రాజధాని అమరావతికి రూ.15వేల కోట్లు కేటాయించడం మర్షణీయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్నడూ లేని విధంగా ఏపీకి నిధులు కేటటాయింపు జరిగిందన్నారు. ఏపీ రాజధాని అమరావతి నెంబర్ వన్‌గా నిర్మానం కాబోతుందన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు పూర్తికి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఏపీకి రూ.15వేల కోట్లు ఇవ్వడంపై కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ అధినేత జగన్ తన చిన్నాన్న వైఎస్.వివేకాను హత్య చేస్తే ఇప్పటి వరకు ధర్నా చేయలేకపోగా ప్రస్తుతం తన పార్టీ నేతలతో కలిసి ధర్నా చేయడం హేయమైన చర్య అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధికి జగన్ సహకరించాలన్నారు. వెనకబడిన ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో అటు అభివృద్ధి, ఇటు సంక్షేమం పరంగా రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు.


# హైవేలో భూములు కొల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించండి

మైదుకూరు జులై 24, ప్రభాతవార్త :

హైవేలో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని భూములు కొల్పోయిన రైతులతో కలిసి రైతు సంఘం నాయకులు హైవే పనులను అడ్డుకున్నారు. మైదుకూరు పట్టణం ప్రొద్దుటూరు రోడ్డు బళ్లారి – కృష్ణ పట్నం నేషనల్ హైవేకు భూములు కొల్పోయిన రైతు కుటుంబాలతో కలిసి హైవే పనులను అడ్డుకున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, అనంతరం భాస్కర్ మాట్లాడుతూ ఏవైన చిన్న చిన్న సమస్యలు ఉత్పన్నమైతే ఆ సమస్యలను అధికారులు పరిష్కరించకపోవడం వలన భాధితులైతే నేమి, రైతు సంఘం నాయకులైతే నేమి ఇలాంటి నిరసన కార్యక్రమాలు చేయవలసిన అవసరం వస్తుందన్నారు. కావునా ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు, నేషనల్ హైవేకు భూములు కొల్పోయిన భాధిత రైతు కుటుంభాలకు నష్ట పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులుచిలింగారి పెద్దపుల్లయ్య, రైతు సంఘం నాయకులు కొమ్మినేని చెన్నయ్య, కంచం నారాయణ, మరియు భాధిత రైతు కుటుంభాల సభ్యులు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి

పీలేరు, జూలై 24 ప్రభాతవార్తః



నియోజకవర్గంలోని కలికిరి పంచాయతీలో బాలికోన్నత పాఠశాల నందు 2023-2024 సంవత్సరంగాను 10వ తరగతి నందు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులుకు కలికిరి వాస్తవ్యులు డాక్టర్ ప్రమీల, రాజగోపాల్‌రెడ్డి వారి తల్లి కష్ణమ్మ మెమోరియల్ మెరిట్ స్కాలర్‌షిప్పు ద్వారా 576 మార్కులు సాధించిన ఎం. రుబీనాకు రూ.25వేలు, 557 మార్కులు సాధించిన వెన్నెల రూ.15వేలు, 556 మార్కులు సాధించిన సుప్రియకు రూ.10వేలు కలికిరి గ్రామ పంచాయతీ సర్పంచి యల్లయ్య, కలికిరి మండల తెదేపా యువనాయకులు రెడ్డివారి యోగేష్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే సంవత్సరంలో భావితరాల భవిష్యత్తు కోసం చదువులు ప్రోత్సహించడం కోసం యోగేష్‌రెడ్డి కూడా ఆర్థికసాయం చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవనశైలి వ్యాదులు నియంత్రణ సాధ్యమే

డాక్టర్ రమేష్‌రెడ్డి

పీలేరు, జూలై 24 ప్రభాతవార్తః

నియంత్రనే తప్ప పూర్తిగా నయం కాని జీవనశైలి వ్యాధుల్లో మధుమేహం వ్యాధి ఒకటని పీహెచ్‌సీ వైద్యాధికారి రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం గాండ్లపల్లె గ్రామంలో మధుమేహంపై జాగ్రత్తలు అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శరీరంలో తగినంత ఇన్సులిన్ ను ఉత్పత్తి చేయకపోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి ప్రతికూలతగల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యకు కొన్ని మంచి అలవాట్లను అలవర్చుకుంటే తప్ప ఆరోగ్యంగా జీవించలేమన్నారు. దూమ, మద్యపానాలకు అధిక ఒత్తిడికి, తీపి పదార్థాలకు దూరండా ఉండాలని సమయానికి మందులు తింటూ నిత్యం వ్యాయామం చేయాలని తాజా ఆకుకూరలతో మితహారం భుజించాలన్నారు. లేనిచో వ్యాధి తీవ్రత అధికమై అంధత్వం, మూత్ర పిండాల వైఫల్యం, గుండె, నరాలు తదితర అవయవాలపై చెడు ప్రభావాలు ఉ ంటాయని డాక్టర్ రమేష్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ఏఎన్ఎం , సీహెచ్ఓ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంగురించి మాట్లాడేఅర్హతజగన్‌కులేదు...?

పెద్దమండ్యం జూలై 24 ప్రభాతవార్త

మాజిముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యం అంటేనీకు తెలుసా..దానిగురించి మాట్లాడేహక్కు నీకుందాఅని మాజిటిడిపిఅధ్యక్ష్యడు సిద్దవరంప్రసాద్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసినమొదటి వ్యక్తినువ్వే. దేవాలయంలాంటి అసెంబ్లీని బూతులుమాట్లాడించి పైసా చికానందం పొందావు. గౌరవసభను కౌరవసభగామార్చి సభ్యసమాజం తలదించుకునేలా చేశావు సభాసాంప్రదాయలుతెలియనినువ్వు రాజ్యాం గవిలువలు గురించిమాట్లాడే అర్హతేలేదు. నీఅధికారంలో పోలీసువ్యవస్తను చెప్పుచేతల్లో పెట్టుకుని ఆనాటిప్రతిపక్ష నాయకులను ఇస్టానుసారంగా జైలుకుపంపిననువ్వు అదేపోలీసులకు నీతులువల్లిస్తున్నావు. అసలునువ్వు రాజకీయాలకే పనికిరావని నువ్వుఫ్యాక్షనిస్టువని ప్రజలుగ్రహించి నిన్ను ప్రతిపక్షహోదాకుకూడా అర్హుడవుకావని తీర్పుఇచ్చినా సిగ్గురావడంలేదు. ఒకఐఎస్‌అధికారిని మోకాల్లపై కూర్చోపెట్టావు, చంద్రయ్యపీకకోసినరోజు, డాక్టర్‌ను పిచ్చివాడిగా ముద్రవేసి నడిరోడ్డుపై బట్టలిప్పినరోజు, సుబ్రమణ్యామణ్యం అనేడ్రైవర్‌నుచంపి డోర్‌డెలివరీచేసినరోజు, అమర్‌నాద్అనే పిల్లవాడిని పెట్రోల్‌పోసి తగలపెట్టినరోజు ప్రజాస్వామ్యం విలువలు ఏమయ్యాయి, నువ్వు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నావు. పోలీసుల కుమూడుసింహాలవిలుగురించి నువ్వుమాట్లాడుతున్నావా జగన్‌మోహన్‌రెడ్డిఅని ఎద్దేవాచేశారు. ప్రజాస్వామ్యం గురించినువ్వు చంద్రబాబుదగ్గర నేర్చుకోవాలని హితవుపలికారు. వినుకొండ రషీద్‌హత్య టిడిపిపైరుద్ది శవరాజకీయంచేస్తూ డిల్లీలోధర్నాకువెళ్ళావు. స్వంతబాబాయ్‌వివేకాహత్య చేసినవారిని నీప్రభుత్వంలో ఎందుకు ఛేదించలేకపోయావో అదిఅంద రికి తెలిసినవషయమే. దానికిసూత్రదారివినువ్వేనని. ఇకనైనా శవరాజకీయాలుమాని అసెంబ్లీకివెళ్ళి ప్రతిపక్షహోదాను కాపాడుకొని ప్రజలు ఛీదరించుకోకముందే వారిమన్ననపొందాలన్నారు.

# ఏపికివరదలానిధులు...ఆనందంలో కూటమిశ్రేణులు

పెద్దమండ్యం జూలై 2 ప్రభాతవార్త

కేంద్రంనుండి రాష్టానికి నిధులువరదలారావడం చంద్రబాబుపవన్‌ల కృషేనని టీడిపి, జనసేన నాయకులు బుధవారం సంబరాలు జరుపుకున్నారు. అమరావతి రాజధానికి 15వేలకోట్లు, ఆంధ్రులజీవనాడి అయిన పోలవరంప్రాజెక్టుకు పూర్తిచేయుటకు సహకారం, వైజాగ్-చేన్నైకారిడార్‌కు నిధులు, రహదారులు అభివృద్ధికి ప్రత్యేకనిధులు, ఇవ్వడం సుభపరిణామ మని సంబరాలుజరుపుకునారు. అమరావతి రాజధానికోసం 33వేలెకరాలుసేకరించిన చంద్రబాబు ప్రపంచంలోనే గొప్పరాజధాని నిర్మాణంచేపట్టాలని సంకల్పించి శ్రమించారు. 2019కే 73శాతంపనులు పూర్తిచేశారు. అనంతరం అధికారంలోకి వచ్చినవైసీపి రివర్స్ టెండరింగ్‌పేరుతో పోలవరంను, రాష్టాన్ని సర్వనాశనంచేశారు. 13లక్షలకోట్ల అప్పులుచేసి జలసాలు, దోపిడీలుచేసి అభివృద్ధిఅనేదిలేకుండా రాష్టాన్ని సర్వనాశనం చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలుతేరుకుని టిడిపిపట్టంకట్టారు. దీంతో ఎన్డీఏకూటమికి రాష్టానికి గొప్పసహాయ సహకారాలు అందించడ ం సుభపరిణామంఅని కొనియాడారు. దీంతో రాష్టంఅభివృద్ధిలో పరుగుపెడుతుదన్నారు. ఈకార్యక్రమంలో టీడిపినాయకులుగంగాదర, మహేశ్వర రెడ్డిబాషా, ఖయ్యూం, సయ్యద్‌సావలి, జనసేనకార్యకర్తలు అష్రాప్, నాగూర్‌వల్లి, పెద్దరెడ్డెప్పధనుజయ, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

# అధిక పీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

పోరుమామిళ్ల, జూలై 24 ప్రభాతవార్త :

పోరుమామిళ్ల మండలంలో ఉన్నటువంటి ప్రైవేటు విద్యాసంస్తలపై చర్యలు తీసుకోవాలని మరియు విద్యాసంస్థలపై చర్యలు తీసుకుని , వాటిని సీజ్ చేయాలని ఎస్ఐఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ పుస్తకాలు, యూనిఫాం, తదితర ఖర్చులపై వేలాది రూపాయలు దోపిడి చేస్తున్నారని , విద్యార్థుల తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఫీజుల వివరాలు నోటీసు బోర్డులో పెట్టకపోవడం బాధాకరమని ఇలాంటి విద్యాసంస్థలపై సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. అలాగే గుర్తింపులేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ మండల, జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఆయా విద్యాసంస్థల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు వంశీ, మండల నాయకులు కిశోర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువులకు, మేకలకు, గొర్రెలకు వైద్య చికిత్స

ముద్దనూరు, జూలై 24, ప్రభాతవార్త:

రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగముగా ముద్దనూరు మండలంలోని కొత్త చౌటిపల్లి గ్రామములో రైతు సేవా కేంద్రము వద్ద బుధవారం నాడు పశువులకు ఫర్టిలిటీ క్యాంపు నిర్వహించామని పశువైద్యాధికారి డా.వాసా శ్రీనివాస తెలిపారు. ఆవులు మరియు గేదెలకు గర్భ కోశ వ్యాధులకు వైద్యము చేయడము జరిగిందని, ఎదకు రాని పశువులకు ఎముకల పొడి, మాత్రలు, మందులు ఇచ్చామని తెలిపారు. కొత్తగా నియమింపబడిన అనిమల్ హస్బెండ్రి అసిస్టెంట్స్‌కు కృత్రిమ గర్భధారణ చేయడంలో ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని, గొర్రెలు మరియు మేకలలో వివిధ వ్యాధులకు వైద్యం చేయడం జరిగింది. డిఎల్‌డిఏ డిస్ట్రిక్ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ అథారిటి, కడప నుండి డాక్టర్ శివరామిరెడ్డి వివిధ గర్భకోశ వ్యాధులకు వైద్యము చేశారని ఆయన పేర్కొన్నారు. పాల ఉత్పత్తి తగ్గిన పశువులకు, జీర్ణ శక్తి లేని పశువులకు వైద్యం చేశారు. దూడలు, గొర్రెలు మరియు మేకలకు నులి పురుగులు, బద్దె పురుగుల నిర్మూళనకు ఎలిక పాముల మందు త్రాపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమబిందు, వేల్పుచర్ల పశు వైద్యాధికారి శకుంతలమ్మ, శశిరేఖ, శివ లింగేశ్వర్ రెడ్డి, నాగుమయ్య, యాసీన్, లావణ్య, వీరేంద్ర, పార్థసారథి మరియు ట్రైనీ పశువైద్యాధికారులు పాల్గొన్నారు.

## గౌతమి కళాశాలలో విధ్యార్థినిలకు ఓరియంటేషన్ కార్యక్రమం

ప్రొద్దుటూరు, జూలై 24, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు మండలం పెద్దశెట్టిపల్లె గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళావాలలో మొదటి సంవత్సర విధ్యార్థినిలకు ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషన్ స్పీకర్ అభిషేక్ సింగంశెట్టి హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రామసుబ్బమ్మ తెలిపారు. ఈ సంధర్భంగా అభిషేక్ విధ్యార్థినిలకు మనోధైర్యాన్ని నింపుతూ, ప్రస్తుతమున్న సమాజంలో కాలం యొక్క విలువను మరియు సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో అని నిర్ధేశించారు. అలాగే జీవితంలో ప్రతి ఒక్కరికి ఫెయిల్యూర్ అనేతి ఏమి నేర్పిస్తుందని, ఫెయిల్యూర్‌ను ఎలా అధిగమించడానికి ఎలాంటి మార్గాలు ఉన్నాయని ఉపదేశించారు. అలాగే ప్రతి విధ్యార్థిని జీవితంలో తల్లిదండ్రుల పాత్ర మరియు వారి ఆలోచనలకు తగ్గట్లుగా ఉండాలని తెలియజేవారు. వీటితో పాటు కొన్ని ఆక్టివిటీలు చేయించడం ద్వారా కూడ మనోవికాసాన్ని పెంపొందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రారెడ్డి, కో డైరెక్టర్ శైలూష, ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, వివిధ విభాగ అధిపతులు బాల సుబ్బన్న, మహమ్మద్ జాబీర్, యాకూబ్ అలీ, విజయమ్మ, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# తెదేపా కార్యకర్తపై తుపాకులతో దాడి



పీలేరు, జూలై 24 ప్రభాతవార్తః

మండలంలోని కావలిపల్లె పంచాయతీ ఒంటిల్లులో తెదేపా కార్యకర్త గిరినాయుడును తుపాకులతో బెదిరించిన గుర్తు తెలియని దుండగులు. మంగళవారం రాత్రి 9గంటల సమయంలో ద్విచక్రవాహనంలో ముఖాలు కనడబడకుండా మాస్కులు ధరించి గిరినాయుడు ఇంటికి వచ్చి తుపాకులతో బెదిరించిన గుర్తు తెలియని దుండగులు పీలేరు-రాయచోటి జాతీయ రహదారిపక్కనే ఘటన జరిగింది. కుటుంబ సభ్యులపై దాడి ,అనంతరం గిరి నాయుడుపై తుపాకీ గురిపెట్టి కాల్చడంతో పేలకపోవడంతో తప్పించుకున్నానని బాధితుడు గిరినాయుడు తెలిపారు. మీకేమి కావాలో చెప్పండి ఇచ్చేస్తామంటూ ప్రాధేయపడిన కుటుంబ సభ్యులు తోపులాటలో తుపాకీ కిందపడిపోవడంతో తప్పించుకుని రోడ్డుపైకి వచ్చి బస్సు ఆపే ప్రయత్నంలో తుపాకులతో వెంబడించిన దుండగులు, ప్రమాదాన్ని పసిగట్టిన బస్సు డ్రైవరు బస్సు ఆపకుండా వెళ్లిపోవడంతో వెనుతిరిగిన దుండగులు, ఇంటిలో కుటుంబ సభ్యులు ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని డీఎస్పీకు వివరించారు. గత రెండేళ్ల క్రితం కూడా ఇలాగే ఘటన పక్కన పెట్రోలు బంకు దగ్గర దాడి జరిగిందని గిరినాయుడు తెలియజేశారు. వ్యక్తిగత కక్షా, లేక రాజకీయ కక్షా అని వివరణ కోరగా రాజకీయ కక్షలే అంటున్న బాధితుడు ఘటనకు ఎవరు పాల్పడ్డారో సమాచారం తెలియాల్సి ఉందన్నారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం డీఎస్పీ రామచంద్రరావు సంఘటనాస్థలం చేరుకుని జరిగిన ఘటనా స్థలంలో దొరికిన తుపాకీ స్వాధీనం చేసుకుని అనతంరం కొంతమంది అనుమానితుల పేర్లు చెప్పడంతో కేసు దర్యాప్తు చేపట్టారు.

## రెవెన్యూ కార్యాలయంలో సీఎం, డిప్యూటీ సీఎం ఫొటోలు ఏర్పాటు



**రామాపురం, జులై 24, ప్రభాతవార్త:** స్థానిక తహసీల్దారు కార్యాలయంలో బుధవారం సీఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫొటోలను ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు శ్రీనివాసులు తెలిపారు. అలాగే రాత్రి వేళల్లో వాచ్‌మెన్, ఇద్దరు వీఆర్ఏలు కాపలా ఉంటారని ఆయన తెలిపారు. ప్రతి గదిలోను పరిశుభ్రంగా చేయడం జరిగిందన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం

– డీఈవో శివప్రకాష్‌రెడ్డి



**రామాపురం, జులై 24, ప్రభాతవార్త:** మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నమయ్య జిల్లా డీఈవో శివప్రకాష్‌రెడ్డి అన్నారు. శిక్ష సప్తహే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని గువ్వల చెరువు తెలుగు, ఉర్దూ, నీలకంఠరావుపేట తెలుగు, ఉర్దూ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. విద్యార్థుల క్రీడలను పర్యవేక్షించారు. అనంతరం ఆయన నీలకంఠరావుపేట తెలుగు హైస్కూల్లో ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థులకు సబ్జెక్టు వారిగా విద్య అర్థమయ్యేలా బోధించాలని సూచించారు. పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ, పాఠశాల పీడీ ఎస్.నరేంద్రకుమార్‌రెడ్డి, డీవో ఆఫీస్ సీసీ అభిబ్, పీఆర్‌టటీయూ హుక్కు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

– ఈఓపీఆర్డీ ఉషారాణి



**రామాపురం, జులై 24, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈఓపీఆర్డీ ఉషారాణి అన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ఎపారిశుద్ధ్య పనులను ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కావడంతో దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మునిపాటి ధనలక్ష్మీ, కార్యదర్శి నాగవేణి, టీడీపీ నాయకులు బండారు తిమ్మారెడ్డి, చిట్టిరెడ్డయ్య, గాడి నరహరి తదితరులు పాల్గొన్నారు.

## భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణతో దేశభక్తి

– డిప్యూటీ ఈఓ రాజగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసరెడ్డి



**కడప కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త:** సమాజ సేవ సంస్థ భారత స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల లెక్చరర్స్ శిక్షణ పొందడం గర్వంగా ఉంది. తరువాత పిల్లలకు విద్యను నేర్పిస్తూ ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని డిప్యూటీ ఈవో రాజ్‌గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసరెడ్డిలు అన్నారు. కడప శంకరాపురంలో భారత స్కౌట్స్ అండ గైడ్స్ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో జరుగుతున్న స్కౌట్స్ మాస్టర్ మరియు ఆర్‌ఎస్‌ఎల్ శిక్షణలో 6వ రోజు కడప డిప్యూటీ విద్యాశాఖాధికారి, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసరెడ్డి అతిథులుగా హాజరై ప్రసంగించారు. బాల బాలికలు చదువుతో పాటు దేశభక్తిని, క్రమశిక్షణను నైతిక విలువలను పెంపొందించి వారిని బాధ్యతాయుతమైన సమాజ సేవకులుగా తీర్చి దిద్దడానికి ప్రారంభించిన ఈ బాలబట ఉద్యమంలో పాల్గొన్న గర్వకారణం. స్కౌట్ ఉద్యమ పితామహుడు బెడెన్ పావెల్‌ను ఆదర్శంగా తీసుకొని వారు నడిచిన మార్గాలను వారు ఏర్పాటు చేసిన అనేక శిక్షణలను నేర్చుకుంటూ విద్యార్థులకు కూడా నేర్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. భారత స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రమీల, కోశాధికారి శివశంకరరెడ్డి, సహాయ కార్యదర్శి ఖాదర్‌బాషా, సంయుక్త కార్యదర్శి వెంకటసుబ్బయ్య, క్యాంప్ అధికారులు వెంకటేశ్వర్లు, లియో ఆంటోని, ఏఎస్‌ఓసీ లక్ష్మీకర, సూర్యప్రకాష్, మాస్టర్లు, లీడర్లు పాల్గొన్నారు.

## బీమా ప్రతి కుటుంబానికి జీవనాధారం

– ఎంపీడీవో కృష్ణమూర్తి



**తంబళ్లపల్లె, జులై 24, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ బీమా చేసుకుంటే భవిష్యత్తులో ఆ వ్యక్తితో పాటు ఆ కుటుంబానికి జీవనాధారంగా నిలుస్తుందని ఎంపీడీవో కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో హెల్త్ ఇన్సూరెన్స్‌పై అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు ప్రతి ఒక్కరూ బీమా చేయించుకుంటే హెల్త్ ఇన్సూరెన్స్‌తో పాటు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్‌తో ఉపశమనం పొందవచ్చన్నారు. చిత్తూరు పోస్టల్ బ్రాచ్ మేనేజర్ నాగార్జున మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య బీమాతో పాటు ప్రమాద బీమా చేయించుకుంటే ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.15లక్షలు బీమా వర్తిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ కకేవలం రూ.755 బీమా చెల్లించి నామినీతో బీమా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది అక్కడికక్కడే రూ.755 చెల్లించి బీమా చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అంజనప్ప, ఈఓఆర్డీ దిలీప్‌కుమార్ నాయక్, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## పరసతోపు పంచాయతీలో పారిశుద్ధ్య పనులు



**తంబళ్లపల్లె, జులై 24, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీలో బుధవారం ఎంపీడీవో కృష్ణమూర్తి, ఈఓఆర్డీ దిలీప్‌కుమార్ నాయక్‌ల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి సోమశేఖర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా నిర్వహించారు. పక్షోత్సవాల సందర్భంగా గ్రామాల్లో మురికి నీటి కాలువలు శుభ్రం, చెత్తదిబ్బలు, పిచ్చిమొక్కలు తొలగించి బ్లీచింగ్‌తో పాటు మలాథియన్ పిచికారి చేయించారు. పలు ఆరోగ్య సూత్రాలు, పాటించాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ హిమబిందు, గ్రీన్ అంబాసిడర్ సుజాత పాల్గొన్నారు.

## నూతన ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**రాయచోటి, జులై 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను నూతన ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) రాష్ట్ర బాధ్యులు రెడ్డిరమేష్, కొండూరు శ్రీనివాసరాజులు డిమాండ్ చేశారు. బుధవారం వారు ఎన్‌టీఏ నేతలతో కలిసి విజయవాడలో మాజీ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఏఎస్ రామకృష్ణ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీని కలిసి పలు రకాల ఉపాధ్యాయ సమస్యలపై ప్రాతినిధ్యం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అత్యంత ఇబ్బందికరంగా ఉన్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి దాని స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని 117వ జీవోను రద్దు చేయాలని అలాగే పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. ఎంటీఎస్ ఉపాధ్యాయులకు రావాల్సిన 12 నెలల జీతభత్యాన్ని వెంటనే మంజూరు యాలని తెలిపారు. ఇంకా పలు సమస్యలనె పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీఏ నాయకులు జయచంద్రనాయుడు, భాస్కర్‌నాయుడు, ఏబీ రామకృష్ణంరాజు, నల్లమల రామాంజులు, కొండూరు మురళీమోహన రాజు, కులశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యంకి వెంకటరమణయ్య జయంతి వేడుకలు



**ప్రొద్దుటూరు, జులై 24, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం బాలబాలికల గ్రంధాలయంలో బుధవారం గ్రంధాలయ పితామహుడు పద్మ శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి కడప జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం, రిటైర్డ్ హెడ్మాష్టర్ రాజశేఖర్ రాజు విచ్చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ అయ్యంకి వెంకట రమణయ్య ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తులన్నారు. పత్రికా సంపాదకునిగా గ్రంధాలయ సర్వస్వం అనే దినపత్రికను స్థాపించారన్నారు. రాజశేఖర్ రాజు మాట్లాడుతూ అయ్యంకి వెంకటరమణమయ్య తూర్పు గోదావరి జిల్లా కొంకుదూరు గ్రామంలో జన్మించిన వీరు గ్రంధాలయోద్యమాన్ని విప్లవ కేంద్రంగా తీర్చిదిద్దారు. అనేక గ్రంధాలయాలను స్థాపించి పద్మ శ్రీ పురస్కారం అందుకున్నారన్నారు. 1916లో ఆంధ్ర సాహిత్య పత్రికను స్థాపించి రాయప్రోలు, శ్రీశ్రీ రచనలను ప్రచురించి ప్రజలలో చైతన్యం కల్గించిన మహానుభావులు అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వైమానిక దళ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటకొండయ్య, గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, శ్రీనివాసుల రెడ్డి, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత అంబులెన్స్ సేవ ప్రారంభించిన జమా అతె ఇస్లామీ హింద్



**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 24, ప్రభాతవార్త:** జమా అతె ఇస్లామి హింద్ ప్రొద్దుటూరు శాఖ సంఘ సేవ విభాగ ఆధ్వర్యంలో బుధవారం జిన్నా రోడ్డులోని జమా అతే కార్యాలయం వద్ద ఉచిత అంబులెన్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ జమా అతె ఇస్లామి హింద్ సంస్థ చాలా మంచి కార్యక్రమాలు చేస్తూ వస్తుందని ముఖ్యంగా కరోనా టైంలో వారి సేవలు వర్ణనాతీతం అని ముమ్ముందు ఇలాంటి సేవలు మరెన్నో చేయాలని దైవాన్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజరైన జమా అతె ఇస్లామి హింద్ కడప జిల్లా అధ్యక్షులు హుస్సేన్ ఆహ్మద్ మాట్లాడుతూ జమాఅతె ఇస్లామి హింద్ సంస్థ దాదాపుగా ప్రొద్దుటూరులో గత 25సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తుందని, పేద వ్యాధిగ్రస్థులకు ఆర్థిక సహాయం చేయడం, పేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను పట్టణంలో రెండు చోట్ల ఏర్పాటుచేశామని, అలాగే ఉచిత జనాజ వాహణం, పేద వారికి ఖిద్మత్ సొసైటీ ద్వారా వడ్డి లేని ఋణాలు ఇవ్వడం ఇలాంటి ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నామని ఇదంత దాతల సహాయ సహకారాల ద్వారా చేస్తున్నామని తెలిపారు. అనంతరం ముక్తియార్ పచ్చజెండా ఊపి అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు జనాబ్ యన్.యస్,మొహీద్దీన్, పట్టణ అధ్యక్షులు షఫీవుల్లాహ్, మీడియా కార్యదర్శి షరీఫ్, స్థానిక ప్రధాన కార్యదర్శి రహమతుల్లాహ్, పట్టణంలోని పలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వైఖోమ్ నిదియా దేవి



**రాజంపేట అర్బన్, జూలై 24, ప్రభాతవార్త:** రాజంపేట సబ్ కలెక్టర్‌గా వైఖోమ్ నిదియా దేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు సబ్ కలెక్టర్ మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌ను కలివారు. బాధ్యతలు స్వీకరించేందుకు రాజంపేటకు చేరుకున్న సబ్ కలెక్టర్‌కు కార్యాలయ ఏవో సుజాత, సిసి కిరణ్, వేద పండితులు హరి స్వాగతం పలికారు. ఇక్కడ పనిచేస్తున్న ఆర్డీఓ మోహనరావుకు ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదు. బదిలీల్లో భాగంగా అనంతపురం జడ్పి సీఈఓగా పనిచేస్తున్న వైఖోమ్ నిదియా దేవినిరాజంపేట సబ్ కలెక్టర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బాధ్యతలు స్వీకరించిన సబ్ కలెక్టర్‌ను డివిజన్‌లోని తహసీల్దార్లు మర్యాదపూర్వకంగా కలిశారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎంపీడీఓకు యుటీఎఫ్ వినతి

**రాజంపేట అర్బన్, జూలై 24, ప్రభాతవార్త:** పాఠశాల విద్యారంగంలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర యూటీఎఫ్ సంఘం పిలుపుమేరకు రాజంపేట మండల శాఖ ఆధ్వర్యంలో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ డి.చెంగల్ రాజు, జిల్లా కార్యదర్శి పి.వెంకటసుబ్బయ్యలు మండల అభివృద్ధి అధికారి టి.యోగానంద రెడ్డిని బుధవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. జీవో నెంబర్ 117 రద్దు చేసి జీఓ ఎంఎస్ నెంబర్ 55ప్రకారం పాఠశాలలకు టీచర్లను కేటాయించాలన్నారు. ప్రీ ప్రైమరితో పాటు ఒకటి నుండి ఐదు తరగతులు ఒకే పాఠశాలగా నడపాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సిలబస్, ఒకే పరీక్ష విధానం అమలు చేయాలని, హైస్కూల్స్ నందు రెండు మీడియంలను సమాంతరంగా కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించి పని భారం తగ్గించాలన్నారు. హై స్కూల్స్ నందు నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి శివయ్య, కోశాధికారి రామచంద్ర, ఉపాధ్యక్షులు రవిచంద్ర ప్రసాద్, జిల్లా కౌన్సిలర్లు శివకుమార్, సుబ్రమణ్యం, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య అధ్యాపకునికి డాక్టరేట్ ప్రధానం



**రాజంపేట అర్బన్, జూలై 24, ప్రభాతవార్త:** అన్నమాచార్య కళాశాలలో ఈఈఈ విభాగం అధ్యాపకునికి డాక్టరేట్ ప్రధానం చేశారు. అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, రాజంపేటలోని ఈఈఈ విభాగంలో సహాయ ఆచార్యరాలుగా పనిచేస్తున్న ఎన్.సి అల్లూరయ్యకు విఐటీ వేలూరు యూనివర్సిటి పి.హెచ్.డి ప్రధానం చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ తెలియజేశారు. అల్లూరయ్య మల్టీ ఆప్టిమైజేషన్ అండ్ టెక్నో ఎకనామిక్ డిజైన్ ఆఫ్ ఏ హైబ్రీడ్ మైక్రోగ్రిడ్ సిస్టమ్ విత్ రెనోవబుల్ ఎనర్జీ సోర్సస్ అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. విఐటీ యూనివర్సిటి ప్రొఫెసర్ డాక్టర్ పి.విజయ ప్రియ పర్యవేక్షణలో ఈ పీ.హెచ్.డి చేయడం జరిగింది. తాను చేసిన పరిశోధన వలన హైబ్రిడ్ మైక్రో గ్రిడ్ సిస్టమ్‌ను డిజైన్ చేసి సులభంగా రిమోట్ విలేజస్‌కు సస్టయనబుల్ పవన్‌ను తక్కువ పర్ యూనిట్ కాస్ట్‌తో సప్లై చేయవచ్చునన్నారు. ఈ సంధర్భంగా కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ గంగిరెడ్డి, చైర్మెన్ డాక్టర్ సి.రామచంద్రారెడ్డి, వైస్ చైర్మెన్ చొప్పా యల్లారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.పద్మలత, డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక బృందం ఎన్.సి అల్లూరయ్యను అభినందించారు.

## వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 26న రక్తదాన శిబిరం

**ప్రొద్దుటూరు, జూలై 24, ప్రభాతవార్త:** కడప జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థలు మరియు నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదానం వారోత్సవాల్లో భాగంగా ఈనెల 26న వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రొద్దుటరు టిటిడి కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేయనున్నట్లు వికసిత ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శూలం లక్ష్మీదేవి ఒక ప్రకటనలతో తెలియజేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తం యొక్క ఆవశ్యకతను తెలుసుకొని 18ఏళ్ల నుండి 60ఏళ్ల మధ్యలో ఉన్నవాళ్ల 45కేజీలు బరువు కలిగిన వారు రక్తదానం చేసేందుకు 26వ తేది నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి జయప్రదం చేయవలసిందిగా కోరారు. రక్తదాన వారోత్సవాలల కార్యక్రమంలో నగరంలో రక్తం కొరతను నిర్మూలించే దిశగా వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొనే వారు 91541 95061, 96424 71600 అనే నంబర్లకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య

**పోరుమామిళ్ల, జూలై 24 (ప్రభాతవార్త):** మండలంలోని రంగసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీ సమీపాన చంద్రశేఖర్ అనే యువకుడు ఒక చెట్టుకుని ఉరేసుకుని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాలలోకెళితే బుధవారం ఉదయం జగనన్న కాలనీ పరిసర ప్రాంతాలలో బిందెల వ్యాపారం చేసుకుంటున్న ఇరువురు చెట్టుకు ఉన్న మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఎస్ఐ తిమోతి తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వారు తెలిపిన వివరాల మేరకు మృతుడు పోరుమామిళ్లలోని బలిజకోట వీధి వాసిగా గుర్తించామని ఇతను పందుల వ్యాపారం చేసుకుంటున్న సరస్వతి అనే మహిళలను కొన్ని సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారన్నారు. వివాహానంతరం కొంతకాలం భార్యతో కలిసి ఉండేవాడని అనంతరం గత మూడు సంవత్సఆలుగా ఇంటికి రాకుండా ఆత్మకూరులో బేల్దారి పనులు చేసుకుంటూ ఉండేవాడని,ఈమధ్య కాలంలో పోరుమామిళ్లకు వచ్చినప్పటికీ ఇంటికి వెళ్లేవాడు కాదని, బయట తిరుగుతూ ఉండేవారన్నారు. మృతునికి ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్ల సంతానం ఉన్నారన్నారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడప రాదు

**నందలూరు,జులై 24,ప్రభాతవార్త:** నందలూరు మండలం పరిధిలో గల బస్టాండ్ సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ వద్ద బెధవారం మండల పోలీస్ అధికారి అబ్దుల్ జహీర్ సారధ్యంలో కానిస్టేబుల్ వర్మ,దర్బార్ భాషాలు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిన పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ అబ్దుల్ జహీర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే ఎదుటివారి ప్రాణాలుకు ప్రమాదం కల్పించడమేనని దీనిని నివారించేందుకు పై అధికారులు ఆదేశాల మేరకు ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో హైవేపై వెళ్లే వాహనదారులను క్షుణ్ణంగా పరిశీలించినట్లు ఆయన తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడపరాదని వాహనదారులకు ఆయన సూచనలు ఇచ్చారు.

## జనసేన పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి



**బద్వేలు, జూలై 24 ప్రభాతవార్త :** జనసేన పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బసివిరమేష్ పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ జనరల్ సెక్రటరీకొణిదెల నాగబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారన్నారు. ఆయన ఆదేశాల మేరకు ఎన్‌డీఏ కూటమి పొత్తులో భాగంగా జనసేన పార్టీకి రావలసిన 30 శాతాన్ని తీసుకుని పార్టీ బలోపేతానికి ప్రతి జన సైనికుడు పాటుపడాలని సూచించారన్నారు.అలాగే మండలాలాలలో గాని, పంచాయతీలలో గాని, మున్సిపాలిటీ వార్డులలో గాని, అలాగే నియోజకవర్గంలో గాని మన పార్టీకి రావలసిన 30 శాతం మనం తీసుకుని పొత్తుధర్మాన్ని కాపాడాలని, జనసేన ఆశయాలను ప్రజలలోకి తీసుకెళ్లాలనితెలియజేశారన్నారు.

## గుండెపోటుతో ఫీల్డ్ అసిస్టెంటు మృతి



**పీలేరు, జూలై 24 ప్రభాతవార్త:** మండలంలోని ముదుపులవేముల పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంటు గుండెపోటుతో బుదవారం మతిచెందాడు. బంధువుల కథనం మేరకు వివరాలు ముదుపుల వేముల గ్రామం విద్యానగర్‌కు చెందిన పి.నాగార్జున(34) గత కొంతకాలంగా ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంటుగా పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం గుండెపోటు రావడంతో హుటాహుటిన బంధువులు పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నాగార్జున మతిచెందాడు, మతునిక భార్య, ఇద్దరు పిల్లలు కలరు. సమాచారం తెలుసుకున్న ఎంపడీఓ ఉపేంద్రరెడ్డి, ఉపాధి సిబ్బంది సంతాపం తెలిపారు.

## పీలేరులో చోరీ



**పీలేరు, జూలై 24 ప్రభాతవార్త:** పట్టణంలోని శివారుప్రాంతం మదనపల్లె మార్గంలోని ఓ ఇంటిలో మహిళపై దాడిచేసి బంగారు, నగదు అపహరించారు. వివరాలు ప్రకతి వ్యవసాయనిపుణుడు బోదేషావలి ఇంటిలో తల్లి జహిదాబీ ని గుర్తు తెలియని దుండగులు చేతులు కట్టివేసి ఆమె ఒంటిపై ఉన్న బంగారం గాజులు, కమ్మలు, చైను , ముక్కుపుడుకతో పాటు ఇంటిలోని నగదు రూ.60వేలు తీసుకుని పరారైయ్యారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాయచోటి డీఎస్పీ రామచంద్ర రావు, పీలేరు సీఐ మోహన్‌రెడ్డి , వేలిముద్రల నిపుణులు, డాగ్ స్క్వాడ్ విస్తతంగా తనిఖీచేపట్టారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

## మట్టి వినాయకులతో పర్యావరణానికి మేలు



**పులివెందుల రూరల్, జులై 24, ప్రభాతవార్త :** మట్టి వినాయకులతో పర్యావరణానికి మేలు జరుగుతుందని పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ అన్నారు. పులివెందులలోని మున్సిపల్ కార్యాలయం నందు బుధవారం విగ్రహాల తయారీ, అమ్మకందారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ మండలి విగ్రహాల తయారీకి సంబంధించి పలు మార్గదర్శకాలను విడుదల చేసిందన్నారు. ఇందులో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఉపయోగించి విగ్రహాలు తయారు చేయవద్దని సూచించారు. అలా తయారు చేసిన వాటిని నిషేధించాల్సి ఉందన్నారు. కావున పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను తయారు చేసి విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీదర్, మెప్మాలో పనిచేస్తున్న ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి పెద్దపీట చంద్రబాబు ఘనతే



**వేంపల్లె, జులై 24, ప్రభాతవార్త :** కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు పెద్దపీట వేశారంటే సీఎం నారా చంద్రబాబునాయుడు ఘనతేనని వేంపల్లె తెలుగుదేశం పార్టీ మండల కన్వీనరు సింగారెడ్డి రామమునిరెడ్డి అన్నారు. వేంపల్లెలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏపీకి పునర్ నిర్మాణానికి రూ.15వేల కోట్లు, ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు అధిక నిధుల కేటాయింపు, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రగతికి అనుభవజ్ఞుడైన పాలకుడు అవసరాన్ని గుర్తించి ప్రజలు అద్భుతమైన రీతిలో పట్టం కట్టినందుకు ప్రతిఫలం నేడు ఏపీకి కేంద్రం బడ్జెట్‌లో లభిస్తున్న ప్రాధాన్యత తార్కాణమని ఆయన అన్నారు.

## పేద కుటుంబానికి అండగా మానవత



**వేంపల్లె, జులై 24, ప్రభాతవార్త :** వివిధ రోగాల బారిన పడి తీవ్ర దుర్భర జీవితం గడుపుతున్న నిరుపేద కుటుంబానికి మేముసైతం అంటూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అండగా నిలిచింది. వేంపల్లె మండలంలోని కుమ్మరాంపల్లెలో ఎస్సీ కాలనీకి చెందిన ఆ కుటుంబానికి మానవత ద్వారా బుధవారం నిత్యావసర సరుకులతో పాటు బియ్యం ప్యాకెట్ అందించారు. మానవత ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రావణ్‌లతో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబరు డాక్టర్ యోగేశ్వరబాబు, ఇతర కార్యవర్గ సభ్యులు ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సహాయ ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, కన్వీనరు రంగారెడ్డి, బోర్డు సభ్యులు డాక్టర్ రాజారాం, గోవర్ధన్, చల్లా బాలాజి, కోశాధికారి శ్రీకళ, సభ్యులు శివకుమార్, తేజేశ్వర్‌రెడ్డి, శశిభూషణ్‌రెడ్డి, డాక్టర్ అరుణ్, సుభాష్, గోపి, కుమ్మరాంపల్లె సర్పంచి మునేష్, దాసరి శ్రీను, ప్రైవేటు సంస్థ మేనేజరు రామాంజనేయులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.